నిజం మా నైజం...!
RNI NO:TELTEL/2022/81794
# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
తెలుగు దినపత్రిక
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH
www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 08 | మంగళవారం, 09 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## హైదరాబాద్.. మెడికల్ హబ్

### అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు





ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ఆధునీకరణకు సన్నాహాలు

విదేశీయులను ఆకర్షించడమే లక్ష్యం

టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో అన్ని రకాల వైద్య సదుపాయాలు

మెడికల్ టూరిజం వైపు రేవంత్ సర్కార్ అడుగులు

హైదరాబాద్‌ను అంతర్జాతీయ మెడికల్ టూరిజం రాజధానిగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ విదేశీ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలని నిశ్చయించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి, అవసరమైన చర్యలను అధ్యయనం చేసి సిఫార్సులు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో సభ్యులుగా గౌరవ్ ఉప్పల్ , , పి. గౌతమి , డాక్టర్ బీరప్ప ను నియమించింది. ఈ కమిటీ తన అధ్యయనాన్ని పూర్తి చేసి, నెల రోజుల్లోగా ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించాల్సి ఉంటుంది.

6

## జూన్ 21న నీట్ పరీక్ష..ఆ ప్రొఫెసర్లకు లాక్ డౌన్




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** గత నెల 3న నిర్వహించిన నీట్ పేపర్ లీక్ అయిన విషయం తెలిసిందే. రాజస్థాన్ లో పేపర్ లీక్ కారణంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేసింది. అదే విధంగా జూన్ 6న కాక్రోచ్ జనతా పార్టీ నీట్ పేపర్ లీక్‌ను వ్యతిరేకిస్తూ, కేంద్ర విద్యామంత్రి రాజీనామా చేయాలని జంతర్ మంతర్ పెద్ద యోత్తున్న ధర్నా కూడా చేశారు. తాజాగా కేంద్ర విద్యాశాఖ, చీూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. నీట్ పేపర్ సెట్ చేసిన ప్రొఫెసర్లకు లాక్ డౌన్ విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి పేపర్ లీకేజీ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఈ కఠిన నిర్ణయంతో లాక్ డౌన్ అమలు చేస్తున్నారు. లాక్ డౌన్ పరీక్ష పూర్తయ్యేలోపు కొనసాగనుంది. అంటే జూన్ 21న పరీక్ష పూర్తయ్యేలోపు అజ్ఞాతంలోనే ఉండాల్సి వస్తుంది. లాక్ డౌన్ లో ఉన్న అధ్యాపకులకు ఫోన్ తో పాటు.. ఇంటర్నెట్ సదుపాయం లాంటివి ఏవీ ఉండవు. వారి దగ్గరికి వచ్చి పోయేవారిని ఎల్లప్పుడూ కెమెరా నిఘాలో పర్యవేక్షిస్తుంటారు. కేవలం ప్రభుత్వం అనుమతించిన వారినే వారి దగ్గరకు ప్రవేశం ఇస్తారు.

## తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు 3



## 'ఇండియా బ్లాక్' కీలక నిర్ణయాలు




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** జన బంధన్ పేరుతో ఢిల్లీ వేదికగా కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీలు కీలక భేటీ నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా భేటీ విషయాలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మీడియాకు వెల్లడించారు. పార్లమెంటులో రాజ్యాంగ (నూట ముప్పై ఒకటవ సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లులను ఓడించడంలో కూటమి ఐక్యతను ఖర్గే ప్రశంసించారు. » »SIR, ఓట్ల దోపిడీ, ఎన్నికల దొంగతనంపై భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ పంపాలని అంగీకరించాం. ఈ లేఖను అతి త్వరలో భారత ప్రధాన న్యాయమూర్తికి అందజేయనున్నాం," అని ఆయన అన్నారు. నీట్, సీబీఎస్ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులను ప్రభావితం చేసిన అవకతవకల ఆరోపణలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణ రాజీనామాను కోరాలని ఇండియా కూటమి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు కూడా ఖర్గే తెలిపారు."నీట్, సీబీఎస్ఈ పరీక్షలకు హాజరైన లక్షలాది మంది యువతకు ఆయన ద్రోహం చేసినందున, విద్యాశాఖ మంత్రి తక్షణ రాజీనామాను డిమాండ్ చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించాం," అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. యువత, సంస్థాగత సమగ్రత, మరియు నిరంతర ఉమ్మడి ప్రతిపక్ష కూటమిపై దృష్టి సారించే కూటమి తక్షణ కార్యాచరణ ప్రణాళికను ఖర్గే ప్రకటించారు. జాతీయ రాజకీయాలను సమీక్షించడానికి, వ్యూహాన్ని సమన్వయం చేసుకోవడానికి కూటమి భాగస్వాములు ఇకపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమవుతారని ఆయన తెలిపారు. భారత కూటమి నాయకుల తదుపరి అధికారిక సమావేశం ఆగస్టు 8న ఖరారు చేయబడిందని, భవిష్యత్ తేదీలను ఎప్పటికప్పుడు నిర్ణయించి, తెలియజేస్తామని ఆయన చెప్పారు.

## వేల సర్కార్ బడులను తొలగించేందుకు ప్రభుత్వం కుట్ర: కవిత



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తెలంగాణలో విద్యా వ్యవస్థ తీరుపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో రేవంత్ ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు తగ్గించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోందని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన పేద విద్యార్థులను, బాలికలను చదువుకు దూరం చేయాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.7 వల్ల విద్యార్థులు నేరుగా ట్యూషన్ ఫీజులు చెల్లించాల్సి వస్తోందని.. మరోవైపు రూ. 11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని మండిపడ్డారు. ప్రైవేట్ కాలేజీల దోపిడీని అరికట్టేందుకు జీవో నెం.7ను వెంటనే రద్దు చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విద్యా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ఆమె పిలుపునిచ్చారు.డిగ్రీ అడ్మిషన్లలో తీవ్ర గందరగోళం నెలకొందని, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, కమిషనరేట్ వేర్వేరు కోర్సులను సిఫార్సు చేస్తున్నాయని తెలిపారు. యూనివర్సిటీల అనుమతి లేని కోర్సుల్లో కూడా అడ్మిషన్లు సాగుతున్నాయని ఆరోపించారు. గురుకుల పాఠశాలల్లో దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం దారుణమన్నారు.

## సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలు 3





## చారిత్రక ప్రసాదం!

### ఆస్తమా బాధితులకు దివ్యౌషధం

నాంపల్లి గ్రౌండ్స్‌లో చేప ప్రసాదానికి సిద్ధం

నేటి రాత్రి 9గంటల నుంచి పంపిణీ.. అన్ని ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

ఆస్తమా రోగులకు నమ్మకమైన ఆయుర్వేద మెడిసిన్

2

ఏటా మృగశిరకార్తె సందర్భంగా బత్తిని బ్రదర్స్ చేప ప్రసాదం పంపిణీకి హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సిద్ధంగా ఉంది. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి దివ్యౌషధంగా భావించే ఈ ప్రసాదం పంపిణీ కార్యక్రమం సోమవారం రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. స్వీకరించేందుకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వేలాది మంది నగరానికి చేరుకోవడంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసరాలు జనసంద్రంగా మారాయి.



# చారిత్రక.. ప్రసాదం!

## ఆస్తమాకు దివ్యౌషధం

### నాంపల్లి గ్రౌండ్స్‌లో చేప ప్రసాదానికి సిద్ధం

- నేటి రాత్రి 9గంటల నుంచి పంపిణీ
- అన్ని ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- 176 ఏళ్లుగా బత్తిన కుటుంబం సేవాభావం

ఏటా మృగశిర కార్తె సందర్భంగా ఆసక్తిగా ఎదురు చూసే బత్తిని బ్రదర్స్ చేప ప్రసాదం పంపిణీకి హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సిద్ధంగా ఉంది. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి దివ్యౌషధంగా భావించే ఈ ప్రసాదం పంపిణీ కార్యక్రమం సోమవారం రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం మంగళవారం రాత్రి వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. ప్రసాదం స్వీకరించేందుకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వేలాది మంది నగరానికి చేరుకోవడంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. బత్తిని చేప ప్రసాదానికి 176 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. నిజాం పాలన కాలంలో బత్తిని వీరన్న గౌడ్‌కు ఒక సాధువు ఈ రహస్య వనమూలికా మిశ్రమాన్ని అందించారని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారని చారిత్రక కథనం. అప్పటి నుంచి ఐదు తరాలుగా బత్తిని కుటుంబ సభ్యులు ఈ సంప్రదాయాన్ని బాధ్యతగా కొనసాగిస్తున్నారు. మొదట్లో పాతబస్తీలోని వారి నివాసంలోనే చిన్నగా ప్రారంభమైన ఈ పంపిణీ, కాలక్రమేణా ప్రజల తాకిడి లక్షల్లోకి చేరడంతో ప్రభుత్వ సహకారంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు మారింది.

వాస్తవ తెలంగాణ

## ఆస్తమా రోగులకు నమ్మకమైన ఆయుర్వేద మెడిసిన్

**ప్రసాదం స్వీకరణ విధానం**

ఈ ప్రసాదాన్ని ప్రత్యేకమైన పద్ధతిలో అందిస్తారు. కొరమీను చేప పిల్ల నోటిలో పసుపు రంగులో ఉండే వనమూలికల ముద్దను ఉంచి, దానిని వ్యాధిగ్రస్తులతో సజీవంగా మింగిస్తారు. ఈ చేప గొంతులోంచి జారుకుంటూ వెళ్లేటప్పుడు తన సహజ కదలికలతో శ్వాసనాళాల్లో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుందని, ఆ తర్వాత మూలికల ప్రభావంతో ఉపశమనం లభిస్తుందని నిర్వాహకులు, దీన్ని స్వీకరించిన వారు నమ్ముతారు. శాకాహారుల కోసం ఇదే మూలికా మిశ్రమాన్ని బెల్లంలో కలిపి అందిస్తారు. వరుసగా మూడేళ్లపాటు ఈ ప్రసాదం తీసుకుంటే ఉబ్బసం వ్యాధి పూర్తిగా నయమవుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు.

**విశ్వాసం వర్సెస్ విజ్ఞానం**

అయితే, ఈ చేప ప్రసాదంపై శాస్త్రీయ వర్గాల నుంచి ఎన్నో ఏళ్లుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జన విజ్ఞాన వేదిక వంటి హేతువాద సంఘాలు దీని శాస్త్రీయతను ప్రశ్నిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించాయి. దీనికి ఎలాంటి క్లినికల్ ఆధారాలు లేనందున 'మందు'గా కాకుండా 'ప్రసాదం'గా మాత్రమే పిలవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ప్రసాదంలోని మూలికలను ల్యాబ్‌లో పరీక్షించగా, అందులో ఎలాంటి హానికరమైన రసాయనాలు, స్టెరాయిడ్లు లేవని, కేవలం పసుపు, ఇంగువ వంటి సహజ పదార్థాలే ఉన్నట్లు తేలింది. శాస్త్ర విజ్ఞానం దీన్ని కేవలం నమ్మకంగానే చూస్తున్నప్పటికీ, ఏటా లక్షలాది మంది కేవలం తమ అనుభవాలు, విశ్వాసంతోనే ఇక్కడికి తరలివస్తున్నారు.



ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంపిణీ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సౌకర్యం, భద్రతా సిబ్బంది, వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతోంది. కాగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు,

# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మెప్పు కోసం తెలంగాణ నీటి వాటాలను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీటికి ఏపీ ఎన్‌వోసీ ఇస్తే పోలవరం ప్రాజెక్టుకు అనుకూలమని చెప్పడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల అత్యధికంగా పాలమూరు జిల్లాకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పాలమూరుకు కేటాయించిన 90 టీఎంసీల్లో 45 మైనర్ ఇరిగేషన్, 45 డైవర్షన్ లో వచ్చేవి. పాతవి 811, కొత్తగా బ్రిజేష్ ట్రిబ్యునల్ చెప్పిన 194 కలిపితే 1005 టీఎంసీలు పున:పంపిణీ కింద సంక్రమిస్తాయి. అలాగే మరో45 టీఎంసీల నీటిని తెలంగాణకు ఇచ్చే విషయం ట్రిబ్యునల్ తేల్చబోతున్నది. మొత్తంగా 1050లో కనిష్టంగా 700 టీఎంసీలు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి మాత్రం 90 టీఎంసీలకు ఎన్ఓసీ ఇవ్వండి అన్ని నీళ్లు విడిచిపెట్టుకుంటం అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరగనుంది" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో కేటాయించిన 968 టిఎంసీలు, కృష్ణాలో రానున్న 1050 టీఎంసీల నీటికి సంబంధించిన ప్రాజెక్టుల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతనే నదుల అనుసంధానం ప్రక్రియ గురించి మాట్లాడాలన్నారు.గతంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో తాము కావేరి అనుసంధానానికి అనుకూలమనీ, అయితే ఇచ్చంపల్లి లేదా, సమ్మక్క బ్యారేజీ ద్వారా తరలించాడానికి మాత్రమే ఒప్పుకున్నామని చెప్పారు. ఇంటర్ లింకేజిలో నీటిని తరలించే క్రమంలో స్థానిక రాష్ట్రానికి 50 శాతం వాటా ఉంటుందనీ, దాన్ని తెలంగాణకు ఇవ్వకుండా ఉండేందుకు పోలవరం నుంచి నేరుగా తరలించే కుట్రకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. కావేరి అనుసంధానంపై బీజేపీ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రం గుండా పోతే రూ.48వేల కోట్లు, పోలవరం బనకచర్ల ద్వారా అయితే రూ.82వేల కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు అవుతుందన్నారు. ఖర్చు, నిర్వహణ ఎక్కువ అయినా కేంద్రం ఏపీ ప్రయోజనాల కోసమే మొగ్గు చూపుతున్నా తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పోరాడాలని సూచించారు. పోలవరం కావేరీ లింక్‌ను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో ధర్నాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల పక్ష?ం ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని సూచించారు. ఏపీ నీటి దోపిడిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

**301 టీఎంసీల నష్టం...**

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నీటి విధానం వల్ల గోదావరి, కృష్ణాలో మొత్తం 301 టీఎంసీలు నష్ట పోతామని హరీశ్‌రావు అన్నారు. "గోదావరి నీటి వాటా 968 టీంసీలో 828 టీఎంసీలకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) అనుమతించింది. మరో 139 టీఎంసీల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కసారి పోలవరం-కావేరి లింక్ అయిన తర్వాత గోదావరిపై తెలంగాణ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కేంద్రం అనుమంతించదు. పెండింగ్ అనుమతుల 139 టీఎంసీలు, ఇంటర్ లింకింగ్ డైవర్షన్ లో వచ్చే 74టీఎంసీలు కలిపి మొత్తం 211, కృష్ణాలో మరో 90 టీఎంసీలు నష్ట పోవాల్సి వస్తుంది. కేడబ్ల్యూడీటీ ముందు రెండు రాష్ట్రాలు నీటి వాటాలపై తమ వాదనలు ఇప్పటికే వినిపించాయి. త్వరలో అవార్డు రానున్న సందర్భంలో తెలంగాణ తొందరపడి పాలమూరుకు ఎన్‌వోసీ ఇస్తే పోలవరానికి ఒప్పు కోవడమంటే కృష్ణాలో 90 టీంసీలపై హక్కులు కోల్పోవాల్సి ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. గోదావరి కావేరీ లింక్ ప్రాజెక్టుకు, పాలమూరుకు లింక్ పెట్టడమంటే తెలంగాణ జల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు.

# సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలు



**మెదక్ వాస్తవ తెలంగాణ** సంగారెడ్డిలో ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట కవిత ఆరోపించారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన జెండా పండుగకు ఆ పార్టీ నాయకులు కులబ్‌గూర్ దయాకర్ రెడ్డి, సంఘమిత్ర, శ్రీనివాస్ రెడ్డితో కలిసి కవిత టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డిది ఘనమైన ఉద్యమ చరిత్ర అని, 1930లో జోగిపేట నుంచే భారతదేశ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమైందని అన్నారు. అలాంటి చోట జగ్గారెడ్డి, హరీశ్ రావు, దామోదర్, చింతా ప్రభాకర్, రఘునందన్ రావు ఫిక్సింగ్ రాజకీయాలకి పాల్పడుతున్నారని ఆరోపించారు. చూడడానికి వేరువేరు పార్టీల్లో ఉన్నా అందరూ ఒకటే అని 30 ఏండ్లుగా ఇక్కడ రాజ్యమేలుతున్న రాజకీయ పార్టీలు ఏం చేశాయో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని, కానీ సింగూరు ప్రాజెక్టు 15 సంవత్సరాలుగా కుంగిపోతోందని తెలిపారు. హైదరాబాద్‌కు నీరు అందించడంతోపాటు 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ మొట్టమొదటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావు ఇక్కడ నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నారని, సింగూరును పూర్తిగా పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం అది కుంగిపోయి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ విషయమై రఘునందన్ రావు నోరు మెదపడం లేదన్నారు. ఆందోల్‌లో ఒక మంత్రి బావమరిది 200 ఎకరాల భూమిని కబ్జా చేసినా అడిగే నాథుడే లేడని, పటాన్‌చెరు ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు తెలియడం లేదని అన్నారు. మన ప్రాంతాన్ని ప్రేమించే ప్రాంతీయ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, టీఆర్ఎస్ పార్టీని ప్రజలు తమ 'ఇంటి పార్టీ'గా ఆదరించాలని కోరారు.

**'పాంచ జన్యం' పేరిట హామీలు**


తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పాంచ జన్యం పేరుతో ఉచిత విద్య, వైద్యం అందిస్తామని, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక ఆఫీసర్లను నియమిస్తామని, యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కవిత హామీ ఇచ్చారు. ఉపాధి కోసం రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు బ్యాంకుతో సంబంధం లేకుండా సహాయం అందిస్తామన్నారు. సామాజిక న్యాయం పాటిస్తామని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగిపోతుందని తెలిపారు. ఈ హామీలపై నేనిచ్చిన మాట తప్పితే తెల్లాపూర్ శిలాశాసనం వద్ద కట్టేసి రాళ్లతో కొట్టండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి బాలయ్య, నాయకులు కరుణాకర్, నితిన్, శ్రీకాంత్, కేడీఆర్ యువసేన అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పార్టీ శ్రేణులు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి: శంకర్ పల్లి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం స్వచ్ఛ గావ్- సురక్షిత జల్ వాయు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా శంకర్ పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రత వన మహోత్సవం కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత ఘన వ్యర్థాల నిర్వహణ మొదలు అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సీతారాం రెడ్డి, మోకిలా సిఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ సతీష్, ఏపీవో నాగభూషణం, గ్రామ కార్యదర్శి రియాజ్, ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిగ్రీ కాలేజీకి భూమి, నిధులను కేటాయించండి : సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భూమితో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కూడా కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎంఎంసీ కార్యాలయం, 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణాలకు భూమి పూజ తర్వాత జరిగిన సభ వేదికపై వజ్రేష్ యాదవ్,పరమేశ్వర్‌రెడ్డి, రజితాపరమేశ్వర్‌రెడ్డి వినతిపత్రాలను అందచేశారు. ఉప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఐదారేళ్ల క్రితమే ఏర్పాటు చేశారన్నారు. కానీ, నేటికి డిగ్రీ కళాశాల పాఠశాల భవనంలోనే నడుస్తుందన్నారు. దీంతో ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల స్థలంతో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. తక్షణమే స్థల కేటాయింపు, నిధుల కోసం నివేదికను పంపించాలని అధికారులకు ఆదేశించారు.



# నూతన తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసినా విఠల్ నాయక్. కాంగ్రెస్ నాయకులు..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్రా మండల నూతన తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, ప్రవీణ్, రామ్ రెడ్డి, సోమయ్య పాల్గొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణలో మనమందరము భాగస్వాము లము అవుదాం

**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాలసంగారెడ్డిలో 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సహకారంతో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఎన్సిసి విభాగాలు మరియు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ సింగిల్ ప్లాస్టిక్ నియంత్రణ అనే అంశము పై ప్రజలలో అవగాహన కల్పించుటకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి, జిల్లా ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎన్. విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు. ప్రజలలో ఘన వ్యర్థాల నిర్వహణ సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడానికి సంబంధించి మరియు పర్యావరణంలో సమతుల్యతకు సంబంధించి ప్రజలలో అవగాహన కలిగించుటకు సంగారెడ్డి పట్టణంలో వివిధ కంపెనీలలో పనిచేసే సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడెట్లు తో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి ఎన్ విజయలక్ష్మి తెలిపినారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎన్ విజయలక్ష్మి మాట్లాడుతూ భూమిపై ప్లాస్టిక్ వినియోగము పెరగడం వల్ల జంతు జీవ వృక్ష జాతులకు ప్రమాదం ఏర్పడి జీవరాశి మనుగడనే ప్రశ్నార్ధకము అయిందని, సింగిల్ యూత్ ప్లాస్టిక్ పూర్తిగా మనము వాడకుండా ఉండి భూమిలో సులభంగా కలిసిపోయే



వస్తువులతో తయారయ్యే బ్యాగులను, ఇతర వస్తువులను వాడాలని తెలిపినారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం బాధ్యతగా పెట్టుకుని వాటిని సంరక్షించాలని చెట్లు ప్రమాదకరమైన క్యాన్సర్ కారకాలైన క్లోరో ఫ్లోరో కార్బన్లు కార్బన్ మోనాక్సైడ్ వంటి విషవాయువులను పీల్చుకొని, జీవరాశికి మనుగడకు కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని, చెట్లను పెంచడం ద్వారా మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపినారు. కొనసాగించగలిగే అభివృద్ధిలో భాగంగా మనం చెట్లను పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్తు తరాలకు అందించాలని, అప్పుడే ఈ భూమిపై జీవరాశి మనుగడ కొనసాగలుగుతుందని తెలిపినారు ఈ అవగాహన ర్యాలీలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎన్. విజయలక్ష్మి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శిరీష, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్టులు శ్రీమతి పద్మ, సౌమ్య భవాని మరియు అపిటోరియా, కోవలంట్, హానర్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎం.ఎస్. ఎన్. కంపెనీలకు సంబంధించిన సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్క నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం... హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం ఉప సర్పంచ్ రవికుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి** పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇసోజిపేట గ్రామపంచాయతీ వద్ద ఉప సర్పంచ్ రవికుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి సామాజిక బాధ్యత. భూమిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమే. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, నీటిని ఆదా చేద్దాం, ప్రకృతిని సంరక్షిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని పెంచితే రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలం" అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి వనరుల క్షీణత మానవాళికి ప్రమాదకరంగా మారుతున్నాయని, అందువల్ల ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 6మొక్కలు పెట్టాలని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. మొక్క నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం... హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం" అని ఉప సర్పంచ్ రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ వార్డు మెంబర్ చాకలి పద్మ .జోగోల పద్మ. గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గణపతి బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జోగుళ్ళ జనార్ధన్ ఏ.ఎన్.ఎం . భూమమ్మ. అంగన్వాడి టీచర్ మధులత. ఆశ వర్కర్ సంతోష. పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు

# జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించాలి

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నెమలికొండ వేణుమాధవ్ వినతిపత్రం

**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణం జూన్ 8 ముంబై హైదరాబాద్ హైస్పీడ్ రైల్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో పాత డి పి ఆర్ ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ కోరారు. ఈ మేరకు సోమవారం సదాశివపేటలోని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ, ఈ అంశం పై తన వంతు గొంతుక వినిపిస్తానని, హై స్పీడ్ రైల్ జిల్లా ప్రజల హక్కు అని ప్రభాకర్ పేర్కొన్నారని తెలిపారు. వి ఎంఆర్ కార్యాలయానికి మెయిల్ ద్వారా విషయం తెలియజేస్తానని చెప్పారాన్నారు. జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ కేవలం జహీరాబాద్ ప్రాంతానికే కాకుండా మొత్తం సంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధికి కీలకమని తెలిపారు. ముఖ్యంగా జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, నారాయణఖేడ్ ప్రాంతాల పారిశ్రామిక, వాణిజ్య మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ స్టేషన్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. జహీరాబాద్‌లోని నిమ్జ్ , ఇండస్ట్రియల్



స్మార్ట్ సిటీ వంటి ప్రతిష్టాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులకు హైస్పీడ్ రైల్ స్టేషన్ ద్వారా మరింత పెట్టుబడులుఆకర్షితమవుతాయనియువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని అన్నారు. అలాగే జహీరాబాద్ సదాశివపేట సంగారెడ్డి ఎకనామిక్ కారిడార్ అభివృద్ధి చెందడంతో జిల్లా ఆర్థిక ప్రగతి మరింత వేగవంతమవుతుందని వివరించారుహైదరాబాద్‌కు ప్రత్యామ్నాయ వృద్ధి కేంద్రంగా సంగారెడ్డి జిల్లా ఎదగడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, రైతులకు, వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారుఅనంతరం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ మరియు నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, పాత DPRలో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను వేణుమాధవ్ కోరారు. ×మల్లేశం ప్రభాకర్ రెడ్డిరాము బెస్త నర్సింహా ముదిరాజ్ ఇతరులు పాల్గొన్నారు.

# సింగాపురంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ..

## కార్యక్రమంలో పాల్గొన్న శంకరపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగాపురం 1,9,10 వార్డు లలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం సందర్భంగా వార్డు సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ -- మన సంరక్షణ, మొక్కల పెంపకం ద్వారా వన మహోత్సవం విజయవంతం చేయడం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్), వరదల నిర్వహణ మరియు ప్రజల భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకరపల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ శ్వేత పాండు రంగారెడ్డి , వార్డు కౌన్సిలర్లు గణేష్, ఆనంద్, రాజండ్ల వసంత మహేందర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ మడపతి చంద్రమౌళి,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి, శంకర్ పల్లి సీఐ మీర్ మదస్సర్ అలీ, ఎస్సై సురేష్ ,మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మధురా నగర్‌లో రోడ్డు పనులకు, సుచిత్ర కాలనీ లో డ్రైనేజీ పనులకు శ్రీకారం..







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ పరిధిలోని మధురా నగర్‌లో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి అద్వర్యం లో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పంబాల రమేష్ , భూమయ్య యాదవ్ , పొట్ట శ్రీశైలం, బాలు యాదవ్, పొట్ట విఘ్నేశ్వర్, సోమిరెడ్డి, మలారెడ్డి, బద్దం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే నాగారం డివిజన్ పరిధిలోని సుచిత్ర కాలనీలో డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో, పంబాల రమేష్ , భూమయ్య యాదవ్, పొట్ట శ్రీశైలం , బాలు యాదవ్ , సోమిరెడ్డి, కాలనీ అధ్యక్షులు నరేష్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాలనీలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఈ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నాయకులు తెలిపారు.

# కీసర, అంకిరెడ్డి పల్లి మధ్య రోడ్డుకు మరమత్తులు జరపాలి.. ప్రజల ఇబ్బందులను గుర్తించాలి:కీసర మండలం బీజేపీ నాయకులు..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ ఆంకి రెడ్డి పల్లి గ్రామం నుండి అంకి రెడ్డి పల్లి చౌరస్తా ఎక్స్ రోడ్ (కీసర మండలం) వరకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని, ప్రజల ప్రయాణానికి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షులు కోలా బాలరాజు ఆధ్వర్యంలో రామలింగం( డిప్యూటీ కమిషనర్ కీసర) ని స్వయంగా కలిసి పిర్యాధు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి ఎస్. వెంకట్ రెడ్డి, జి. తిరుమల రెడ్డి, జిల్లా మరియు మండల నాయకులు పాల్గొని రహదారి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# కీసర సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ రామలింగం ను కలిసినా బీజేపీ నాయకులు..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ కీసర రామలింగం ను కీసర మండలం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కీసర సర్కిల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని,అందుకు తమ వంతు సహకారం ఉంటుంది అని కీసర బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, అధ్యక్షుడు కోలా బాలరాజు యాదవ్ , కార్యదర్శి నల్లా వెంకట్ రెడ్డి, మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# కాప్రా నూతన తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసినా కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ,నాయకులు





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండల నూతన తహసీల్దార్ ని కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరినూరి నాగ శేషు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాప్రా మండలం అభివృద్ధి లో తమ వంతు సహకారం ఉంటుంది అని, ఎల్లవేళల అందుబాటులో ఉంటామని నాగ శేషు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్కాజ్గిరి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొబ్బరినూరినాగరాజు, మేడ్చల్ మల్కాజిది ఏం సి డైరెక్టర్ పూర్ణ యాదవ్, శ్రీధర్ రెడ్డి, సతీష్ యాదవ్, శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లాపూర్ ఎన్టిఆర్ నాగర్ బంగారు మైసమ్మ ఆలయం ప్రత్యేక పూజలో పాల్గొన్నా సాయికిరణ్ గౌడ్..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ పరిధిలో ని ఎన్టిఆర్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయ లో ప్రత్యేక పూజలో ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ పాల్గొన్నారు. కాలనీ వాసులు సాయి కిరణ్ గౌడ్ కు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నవీన్ ,మధు యాదవ్, ఎన్టిఆర్ నగర్ కాలనీ అధ్యక్షుడు వాసు చారి , చంద్రశేఖర్ చారి శ్రీనివాస్, క్రాంతి ,శంకర్ దయాకర్ మరియు కాలనీ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం,దమ్మాయిగూడ విజయపురి కాలనీ మధ్య కూలిన వంతెనపై తగు చర్యలు తీసుకోవాలని చంద్ర రెడ్డి వినతి..



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ కి నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,

నాగారం గ్రామంలోని హరితా పురి కాలనీ మరియు విజయపురి కాలనీల మధ్య ప్రవహిస్తున్న కాలువపై సరైన వంతెన లేకపోవడం వల్ల నాగారం మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ తెలియజేయడం జరిగింది. 2020 సంవత్సరంలో, ప్రజల సౌకర్యార్థం నాగారం మున్సిపల్ కౌన్సిల్ కాలువపై ఒక వంతెనను నిర్మించింది. అయితే, భారీ వర్షాలు మరియు వరదల కారణంగా ఆ వంతెన కూలిపోయి అప్పటి నుండి ఉపయోగం లేకుండా మారింది. ఈ మార్గం నాగారం, దమ్మాయిగూడ మరియు అనేక ఇతర పరిసర కాలనీల నివాసితులకు ఒక ప్రధాన కనెక్టివిటీ మార్గంగా ఉంది. వేలాది మంది ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు తమ దైనందిన రవాణా అవసరాల కోసం ఈ మార్గంపైనే ఆధారపడి ఉన్నారు.వంతెన లేకపోవడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో పాటు తీవ్రమైన భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. అందువల్ల, భారీ వర్షాలు మరియు వరద పరిస్థితులను తట్టుకోగల శాశ్వతమైన మరియు పటిష్టమైన వంతెనను నిర్మించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కి తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా, అన్నారాయ చెరువు (నాగారం) నుండి చెర్లపల్లి చెరువు వరకు నల్లా వెంబడి రక్షణ గోడలు (రెయినింగ్ వాల్స్) నిర్మించాలని, ప్రస్తుతం, ఈ నల్లాలో మురుగునీరు ప్రవహిస్తోంది మరియు సరైన పక్క గోడలు లేకపోవడం వల్ల సమీప నివాసితులు, పాదచారులు మరియు వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఈ రక్షణ గోడల నిర్మాణం నేల కోతను నివారించడానికి, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి మరియు మెరుగైన మురుగునీటి నిర్వహణకు సహాయపడుతుంది. తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ , నక్క కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర నూతన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లో సోమవారం కార్యాలయం నందు డిప్యూటి కమీషనర్ అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించడం జరిగినది. ప్రజవాణి లో భాగముగా మొత్తం 7 దరఖాస్తులు రావడం జరిగినది. ఇట్టి సమావేశములో ఏ ఎం సి లు వెంకట్రాంరెడ్డి, చంద్రశేఖర్ , వెంకటేష్ , గంగన్న , ఖూ మేఘన మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది.




# హైదరాబాద్.. మెడికల్ హబ్

- అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు
- ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ఆధునీకికరణ
- విదేశీయులను ఆకర్షించడమే లక్ష్యం
- టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో అన్ని రకాల వైద్య సదుపాయాలు
- మెడికల్ టూరిజం వైపు రేవంత్ సర్కార్ అడుగులు

హైదరాబాద్‌ను అంతర్జాతీయ మెడికల్ టూరిజం రాజధానిగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ విదేశీ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలని నిశ్చయించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి, అవసరమైన చర్యలను అధ్యయనం చేసి సిఫార్సులు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో సభ్యులుగా గౌరవ్ ఉప్పల్ , , పి. గౌతమి , డాక్టర్ బీరప్ప ను నియమించింది. ఈ కమిటీ తన అధ్యయనాన్ని పూర్తి చేసి, నెల రోజుల్లోగా ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. **వాస్తవ తెలంగాణ**





## సనత్‌నగర్ టిమ్స్‌లో ...

కమిటీ పరిశీలించే కీలక అంశాల విషయానికి వస్తే సనత్‌నగర్ టిమ్స్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రత్యేక 'ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజం బ్లాక్' ఏర్పాటుపై అధ్యయనం చేయనుంది.విదేశీ రోగులకు అందించే చికిత్సలు, వాటికి సంబంధించిన ప్యాకేజీలు, ధరల విధానాన్ని ఖరారు చేయడం చేయాల్సి ఉంటుంది. విదేశీయుల కోసం భాషా అనువాద సేవలు, వారి సంస్కృతికి తగ్గ ఆహార సదుపాయాలపై సిఫార్సులు కూడా కమిటీ చేయనుంది. తెలంగాణ మెడికల్ అండ్ వెల్‌నెస్ టూరిజం ప్రమోషన్ బోర్డుతో సమన్వయం చేసుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించటం పైన కూడా కమిటీ నివేదిక ఇవ్వనుంది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి వైద్య కేంద్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం త్వరలోనే ఒక భారీ అంతర్జాతీయ మెడికల్ టూరిజం కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

## తెలంగాణను ప్రపంచ ఆరోగ్యపటంలో నిలిపే కీలకఅడుగు

ఈ సందర్భంగా నిమ్స్, టిమ్స్, ఉస్మానియా, గాంధీ వంటి ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక మౌలిక వసతులను అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రులు కింద పేర్కొన్న సంక్లిష్ట చికిత్సల్లో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి: కార్డియాక్ కేర్ (గుండె జబ్బుల చికిత్స), ట్రామా కేర్ (అత్యవసర వైద్యం), న్యూరో సైన్సెస్ & గ్యాస్ట్రో సైన్సెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ విప్లవాత్మక చర్యలు తెలంగాణను ప్రపంచ ఆరోగ్య పటంలో నిలపనున్నాయి



# ఇస్నాపూర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం










**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ సోమవారం పటాన్ చెరు పరిధిలోని ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో 12 వార్డులలో నెలకొన్న సమస్యలపై, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోతె సుమలత ముఖ్య అతిథిగా హాజరై వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ముఖ్యంగా మన వార్డులను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు అన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు వంటివి వాడకం పూర్తిగా పూర్తిగా నిషేధించాలని కోరారు. వాటి స్థానంలో క్లాత్ బ్యాగులు, జూట్ బ్యాగులు, కాగిత సంచులను ఉపయోగించడం అలవాటు చేసుకోవా లన్నారు. ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందిం చాలి. చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వేయకుండా చెత్త బుట్టల్లో మాత్రమే వేయాలని సూచించారు. ఇస్నాపూర్ ప్రాంతం ఇండస్ట్రియల్ ప్రాంతం, కాబట్టి పొల్యూషన్ ఎక్కువ ఉండడంవల్ల కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వల్ల నీటి ప్రవాహం ఆగి దోమలు, వ్యాధులు పెరిగే ప్రమాదం ఉంటుంది. ప్రతి కాలనీ, ప్రతి వార్డులో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద ఎక్కడపడితే అక్కడ చెత్తను పారి వేయదని, ఉదయం పూటే కాకుండా సాయంత్రం వేళలో కూడా చెత్త సేకరణకు మున్సిపల్ సిబ్బంది వస్తున్నారని, అందులోనే వేయాలని కోరారు. ప్లాస్టిక్ రహిత వార్డుల నిర్మాణానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలంలో మురుగునీటి నిల్వ, డ్రైనేజీలు పొంగకుండా, ఓటరు జాబితా మ్యాపింగ్, సవరణలు మరియు సెన్సెస్ ప్రక్రియలపై తమ వద్దకు వచ్చే అధికారులకు ప్రజలు పూర్తి వివరాలను అందించి సహకరించాలని కోరారు. వీధి దీపాల ఏర్పాటు వంటిపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడతామని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డు జారీ ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని, రానివారు ఎలాంటి ఆందోళన గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరి, సంబంధిత శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఎల్ఓలు, వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుమల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు







**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** వాలీబాల్ టోర్నమెంట్ మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగనిర్వహించారు. రెండు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో ఉర్జిత్ విల్లాస్ జట్టు మొదటి బహుమతిని, తెల్లాపూర్ జట్టు రెండవ బహుమతిని సాధించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రఘునందన్ రావు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ గ్రామానికి మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా, రఘునందన్ రావు తన వంతు సహకారం అందించి మినీ స్టేడియం సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెనా ప్రెసిడెంట్ రమణ, శ్రీపాల్ రెడ్డి, రాము గౌడ్, రాజీ రెడ్డి, జి. పండు, ప్రవీణ్, ఎం. శ్రీనివాస్, బి. రఘురాం రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, అనుజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి అంటే ఒక ఉద్యమ చరిత్ర సంగారెడ్డి లో ఫిక్సింగ్ రాజకీయాలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి పట్టణం లో తెరాస పార్టీ కల్వకుంట్ల కవిత జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి లో ఒక్కప్పుడు ఉద్యమం పుటట్టింది ఇక్కడి నుంచే అని అన్నారు 1930 లో జోగిపేట నుంచి స్వాతంత్ర ఉద్యమం ప్రారంభం అయింది అని అన్నారు సంగారెడ్డి లో బీజేపీ బిఆర్ఎస్ కాంగ్రెస్ ఫిక్సింగ్ రాజకీయాలు అని అన్నారు చేసింది ఏమి లేదు వాలాంత ఒకటే అని అన్నారు మేము అధికారం లోకి వస్తే ఉచిత విద్య మరియు ఉచిత చదువు అందిస్తాం అని అన్నారు వచ్చేది మా ప్రభుత్మే మే అన్నారు సింగూర్ డ్యామ్ డీమేజ్ ఐతే హరీష్ రావు ఎమ్ చేసారు అని అన్నారు 10.సంవత్సరాలు ఆయేనా కదా ఇక్కడ ఏరిగేషన్ మంత్రి అన్నారు ఇప్పుడు సింగూర్ పరిస్థితి ఏంటీ అని మండిపడ్డారు.

